
# బొందితో వైకుంఠం

తాడేపల్లి భాగ్యలక్ష్మీ మాధవ్




''యాదవ కులంలో ''ముసలం'' పుట్టింది. ''సాంబుడనే గొల్లవానికి ఆడవేషం వేయటమే కాకుండా, పొత్తికడుపుకి గుడ్డలమర్చి, గర్భవతిలా తయారుచేసి, చిలిపితనంతో శ్రీకృష్ణుని దర్శనార్థం వచ్చే ఋషులను ఆటపట్టించారు గోవులను కాచే గొల్లవారు.

''గర్భవతి అయిన తమ ఆడబడుచు ప్రసవించేది మగబిడ్డా, లేక ఆడబిడ్డా? అని జోస్యం అడిగారు సాంబుడిని చూపించి.

వారి ఆకతాయితనానికి మిగతా ఋషులు శాంతం వహించినా, ముక్కోపి అయిన దూర్వాస మహర్షి మండిపడ్డాడు వారి ప్రశ్నవిని.

తత్ఫలితమే ముసలం పుట్టుక!

దూర్వాసుని శాపం వినగానే గడగడలాడారు గోపబాలురు. వెంటనే సాంబునికి చుట్టిన బట్టలు ఊడబెరికారు. రోకలి బయటపడింది. తద్వారా, యాదవ వంశమే నాశనమనవగలదని శపించాడు దూర్వాస మహాముని.

వెంటనే ద్వారకాపురిలో అన్నీ అపశకునాలు గోచరించసాగాయి. ఆకాశంలో గద్దలూ, రాబందులూ ఎగరసాగాయి. కుక్కలు మోరలెత్తి ఏడుపు మొదలు పెట్టాయి. ఎటుచూచినా ఏదో తెలియని భీతి ఆవహించింది.

బలరామకృష్ణులకు అర్థం అయిపోయింది. ఇక తాము వచ్చిన పని అయిపోయింది. వైకుంఠం చేరే సమయం ఆసన్నమయిందనీ.

గోపబాలురు శ్రీకృష్ణుని పాదాలపైపడి విలపించసాగారు.

శ్రీ కృష్ణుడు వారిని ఓదార్చి, తాత్కాలికంగా, సాంబుడి గర్భాన పుట్టిన ఆ ముసలాన్ని తగలబెట్టి,

బూడిదగా మార్చి, యమునా నదిలో కలపమనీ, అందరూ ఐకమత్యంగా మసలమనీ హితవు చెప్పాడు.

బుడిదగా యమునా నదిలో కలుపబడిన ఆ ముసలం జమ్ముగడ్డి రూపంలో మొలచింది. గొల్లలు తమలో తాము కలహించి, యమునా నదిలో మొలచిన జమ్ము గడ్డితో ఒకరినొకరు హింసించు కుని చనిపోయారు. బూడిదకాగా మిగిలిన రోకలి పన్ను (ఇనుపముక్క) చేపమింగగా, ఒక జాలరి వలలో పడ్డ ఆ చేప అతనిచే చంపబడింది. దాని కడుపులోని ఇనుప ముక్కని బాణం మొనగా చేసి, చెట్టుక్రింద నిద్రపోతున్న శ్రీకృష్ణుని పాదం లేడిచెవిగా భ్రమసి, బాణంతో శ్రీకృష్ణుని వధించాడా జాలరి.

ఆ విధంగా దూర్వాస మహర్షి శాపవశాన యాదవకులం అంతా నాశనం కాగా, యమునానది పొంగి ద్వారక మునిగి పోయింది.

తమ దేముడు, బంధువు, బావగారూ, అయిన శ్రీకృష్ణుని అవతారం సమాప్తమవగానే పాండవులు ఇక తాము జీవించటం వ్యర్థంగా భావించారు. మహాప్రస్థానానికి బయలుదేరారు.

పాండవులు ఆయిదుగురూ, తమ భార్య అయిన ద్రౌపతితో, బొందితో వైకుంఠానికి బయలుదేరారు.

కొంచెం ధూరం పోగానే బలసిన ఓ నల్లకుక్క వారి వెంటబడింది. దానిని తరుమబోయిన తమ్ములను వారించి తమతో దానిని కూడా తీసుకెళ్ళసాగాడు ధర్మరాజు.

వరుసగా ఒకరితర్వాత ఒకరు మార్గమధ్యంలోనే తమ తమ దేహాలను విడిచి వైకుంఠానికి వెళ్ళ సాగారు.

అర్జునుడు, భీముడు, నకులుడూ, సహ దేవుడూ ఆఖరుకి ద్రౌపతి కూడా ఇక నడవలేక తమ దేహాలనూ, ధర్మరాజునీ కూడా వదలి వైకుంఠం చేరారు.

ధర్మరాజు మాత్రం మొండిగా అలా నడుస్తూనే ఉన్నాడు. నల్లకుక్క అతన్ని అనుసరిస్తూనే ఉంది.

★ ★ ★

''ఏంబాబూ? ఎక్కడికో బహుదూర ప్రయాణంలా ఉందే!'' ఒణుకుతున్న గొంతుతో అడిగాడో బ్రాహ్మణుడు మార్గమధ్యంలో.

''వైకుంఠానికి స్వామి!'' వినయంగా నమస్కరించాడు ధర్మరాజు.

''ఏమిటి బొందితోనే?'' మరింత విస్తుబోయాడా బ్రాహ్మణుడు.

అవునన్నట్లుగా తలూపాడు ధర్మరాజు.

''నాయనా! నీ పట్టుదల చూస్తే అన్నంత పనీ చేసేటట్లున్నావు! పెద్ద వాడిని! బ్రాహ్మణుడిని! ఓ చిన్నమాట చెప్పనా?....''

## "సానపట్టినవజ్రం"

సానపట్టిన వజ్రం కథ కమీషు మీకు తెలుసా?

సానపడితేనే వజ్రం సొంపు తెలుస్తుంది. ఔనా?! వజ్రాలకు సానపట్టే పద్ధతిని 1650లో తొలిసారిగా 'కార్డినల్ జోల్స్ యేజరిన్' అనే అతడు ప్రవేశపెట్టాడు. కొన్ని ఇచ్చితమైన కోణాల్లో సానపట్టటం వల్ల వజ్రం అందం కాంతి పెరుగుతాయని ఆయన గుర్తించారు. తొలిసారిగా ఆయన తన దగ్గరున్న 12 వజ్రాలకు సానపట్టించి ప్రదర్శనకు పెట్టాడు. ఆ తర్వాతే వజ్రాలకు సానపట్టటం ఆరంభమయింది.!!

కంసల సత్యనారాయణ

''చెప్పండి! స్వామీ!''

''ఏం కాదూ... బొందితో వైకుంఠమేగే నీకు ఈ నల్ల కుక్క ఎక్కడ దాపురించిందయ్యా! దాన్ని తన్ని తగలేయ్...'' అసహ్యంతో అన్నాడు బ్రాహ్మణుడు.

''కాదు స్వామీ! నేను బయలుదేరినప్పటి నుండీ, కష్టనష్టాలకోర్చి... నన్ను వదలక వస్తూనే ఉంది. కట్టుకున్న భార్యా, తోడబుట్టిన సోదరులూ, నన్ను వదిలి నాకంటే ముందు వైకుంఠ వాసులయ్యారు. కానీ ఈ శునకం మాత్రం నన్ను వదలక వస్తూనే ఉంది. విశ్వాసానికి మారు రూపమైన ఈ శునకాన్ని మాత్రం ఒదులుకోను. క్షమించండి!'' ధృఢంగా అన్నాడు ధర్మరాజు.

'బుద్ధీ కర్మానుసారేణా' అని చేచేతులా వైకుంఠ ప్రాప్తిని పోగొట్టుకుంటావేమోనని నీకు ఆ హితబోధ చేశాను నాయనా! ఇక నీఇష్టం! నేను ముసలి వాడను. నీతో సమంగా నడవలేను. నువు త్వరగా నడిచి వెళ్ళిపోబాబూ!'' నీరసంగా అక్కడే చతికిల బడ్డాడా బ్రాహ్మణుడు.

''ధర్మరాజు అనుమానంగా ఆయన ముఖంలోకి చూశాడు. లీలగా ఏదో అర్థం అయింది. అయినా, మౌనంగా ముందుకు సాగాడు. పదడుగులు వేసి వెనుతిరిగి చూశాడు.

ఆయనకంతా అర్థం అయిపోయింది. తనను పరీక్షించవచ్చిన మాధవునిగా గుర్తించి మనసులోనే నమస్కరించుకున్నాడు.

★ ★ ★

అతి కష్టం మీద అన్నపానాదులు, లేకుండా, బక్కచిక్కిన శరీరంతో ఎట్టకేలకు వైకుంఠం చేరాడు. ధర్మరాజు.

శుష్కించిన అస్థిపంజరంలాంటి శారీరాన్ని అతి కష్టం మీద ఈడ్చుకుంటూ ధర్మరాజుని అనుసరిస్తూనే ఆయనతో పాటు వైకుంఠం చేరుకుంది ఆ నల్లకుక్క.

వైకుంఠ ద్వారాన్ని సమీపించగానే దుంధుభులు ధద్దరిల్లాయి. దేవగానం ఆలపిస్తూ దేవతలు ఎదురొచ్చారు. నారద, తుంబురులు తమ పాండిత్యంతో ధర్మనందనుని మెప్పించాలని ముందుకొచ్చారు... కానీ.

అత్యంత ఉత్సాహంతో ఎదురొచ్చిన దేవగణం అంతా ధర్మరాజుని, ఆయనను అనుసరించి వచ్చిన ఆ నల్లకుక్కనీ చూచి, అవాక్కయి అలా నిలుచుండి పోయారు. వారి ముఖాలలో కనిపించిన భావాన్ని చూచి, ధర్మరాజు, బక్కచిక్కిన ఆ కుక్కని అతి ప్రేమగా దగ్గరకు తీసుకుని దాని ఒడలంతా దువ్వసాగాడు. ఆయాసంతో రొప్పతున్న ఆ కుక్క పొడవైన తన నాలుకను బయట పెట్టి, ప్రేమగా ధర్మరాజు శరీరాన్ని నాకసాగింది.

దేవతల ఒడలంతా అసహ్యంతో గగుర్పొడిచింది.

విజ్ఞుడైన ధర్మరాజు చర్య వారికి ఆశ్చర్యాన్ని కూడా కలిగించింది.

''ధర్మరాజా!...''

తలెత్తి పైకి చూచిన ధర్మరాజు కళ్ళు ఆనందంతో మెరిశాయి విష్ణుమూర్తిని చూడగానే.

రెండడుగులు ముందుకేశాడు ధర్మరాజు.

''ఆగు! ధర్మనందనా! సర్వం తెలిసినవాడవు! అసహ్యంగా ఉన్న ఆ కుక్కను వెంటబెట్టుకుని వైకుంఠానికి వచ్చావు! నీ కంటే ముందుగా వచ్చిన, నీ భార్యా, సోదరులూ నీ రాకకోసం ఎదురు చూస్తున్నారు. నీవొమాత్రం అష్టకష్టాలూ పడి ఆ శునకాన్ని కూడా వైకుంఠానికి తెచ్చావు. దాని మూలాన పడరాని పాట్లు పడ్డావు! అంతేకాకుండా వైకుంఠవాసానికి అయోగ్యుడివయ్యావు! ఇప్పటికైనా మించిపోయింది లేదు. ఆ శునకాన్ని వదిలేయి. వైకుంఠద్వారాలు నీ కోసం తెరచిఉన్నాయి.'' మంద స్వరంతో అన్నాడు నారాయణుడు.

ఆయన ముఖంలో మార్గమధ్యంలో తనను హెచ్చరించిన ముసలి బ్రాహ్మణుడు కనిపించాడు.

ధర్మరాజు నల్లకుక్కవంక చూశాడు.

''నన్ను వదులుతావా! నువు ధర్మానికి ప్రతిరూపమంటారే! నీతో వైకుంఠానికి వస్తే అతిహీనమైన ఈ శరీరాన్ని విడిచి, తద్వారా జన్మరాహిత్యాన్ని పొందవచ్చనే ఆశతో, అనుక్షణం నిన్ను అంటిపెట్టుకున్నానే... అలాటి నన్ను నిర్దయగా వదిలేస్తావా? నీ స్వార్థం నీవు చూసుకుం

...వా? "అన్నట్లుగా దీనంగా చూస్తోంది తోక ఊపుకుంటూ.

ధర్మరాజు ఓ నిర్ణయానికొచ్చేశాడు.

వెంటనే నడవటానికి కూడా ఓపికలేని ఆ కుక్కని ఒక్కసారిగా పైకెత్తుకుని, పసిపిల్లలా గుండెల్లో పొదువుకుని వెనక్కు తిరిగాడు.

అందరూ తెల్లముఖం వేశారు.

వైకుంఠ వాసుడు చిరునవ్వు నవ్వాడు.

"అయితే ధర్మరాజా! ఆ కుక్క కోసం అతిదుర్లభమైన స్వర్గాన్ని కూడా కాదంటున్నావా?"

ఒక్కసారి వెనక్కుతిరిగాడు ధర్మరాజు.

"మహానుభావా! సర్వం తెలిసిన మవు నన్నిలా ప్రశ్నించటం న్యాయమా? ధర్మాన్ని ఆచరించటంలో నీకు నేను చెప్పేదేముంది? తననే నమ్మి, శరణుకోరిన పావురాన్ని తన శరీరభాగం బదులుగా ఇచ్చి శిబి చక్రవర్తి, దానిని కాపాడలేదా? ధర్మాన్ని కాపాడటం కోసమేగా హరిశ్చంద్రుడు భార్యాబిడ్డల్ని తన సర్వస్వాన్ని కోల్పోయింది. ఇంతెందుకు? నా సోదరుడు కర్ణుడు తన ప్రాణాలకు హానికలుగుతుందని తెలిసినా తన కవచకుండలాలు ఇంద్రునికి దానమొసగలేదా!"

"జీవితాంతం తోడూ, నీడగా ఉంటానని అగ్నిసాక్షిగా ప్రమాణం చేసిన నా భార్య ద్రౌపతి, నన్నమసరించలేక తన శరీరాన్ని మధ్యలోనే వదిలేసి వైకుంఠం చేరుకుంది. నేను వారి బహిఃప్రాణంగా భావించే నా సోదరులు నాతో రాలేక మధ్యలోనే ఆగిపోయి తమ దేహాలను విడిచి వైకుంఠం చేరారు. కానీ నాతోపాటు అష్టకష్టాలు పడినా నన్ను వదలక వచ్చిన ఈ శునకాన్ని వదలలేను. నాకు వైకుంఠప్రాప్తి లేదు. వస్తాను..." గిరుక్కున వెనక్కు తిరిగాడు ధర్మరాజు.

"ఆగు ధర్మనందనా! ఆగు!"

ధర్మరాజు చేతిలోని కుక్క మాయమైపోయింది.

ధర్మరాజు ఎదురుగా యమధర్మరాజు నిలుచున్నాడు చిరునవ్వుతో.

"ధర్మరాజా! ఇంతవరకూ నిన్నమసరించి వచ్చింది నేనే. నీ ధర్మదీక్ష పరీక్షించటానికే ఇలా శునకవతారాన్ని ఎత్తాను. ధర్మాచరణలో స్వర్గాన్ని కూడా తృణప్రాయంగా తోసివేసే నిన్ను కన్నతల్లి ఎంత అదృష్టవంతురాలు! పదనాయనా! వైకుంఠద్వారాలు నీకోసం తెరచి ఉన్నాయి."

ధర్మరాజు భుజం చుట్టూ అప్యాయంగా చేతులు చుట్టాడు యమధర్మరాజు.

ఆయనలోని పితృహృదయం ఉప్పొంగింది.

అత్యంత వైభవంగా వైకుంఠంలో అడుగు పెట్టాడు ధర్మరాజు దేవతలందరూ పుష్పాక్షతలు జల్లగా.

●

## అద్భుత ప్రపంచం

# ఇదోరక జూదం

పందాలు కట్టటం, రకరకాల జూదాలు ఆట్టం ప్రపంచంలో పలురకాలుగా వుంది. జూదంలో భార్యని పందెం కాసిన భారతమహాకావ్య సంఘటన చాలామందికి తెలుసు. కానీ మంచి అభి... , చక్కటి ప్రయోజనాన్ని ఆశించి (అంటే ...ర్థం లేకుండా అనికాదు) ఆడే చిత్రమైన జూదం గురించి చెప్పుకోవాలంటే (MASTERSON) మేస్టర్‌సన్ గురించి తెలుసుకోవాలి. అతనికన్నా ముందు యీ ఉదంతం వివరాల కోసం రాడిక్ గురించి తెలుసుకోవాలి.



జాన్ రాడిక్ నటుడు, చలనచిత్ర నిర్మాత. అతనికి నాటకాలంటే అభిమానం. అతను భార్యతో కలిపి హనీమూన్‌కి ఆస్ట్రేలియా వెళ్ళాడు. అడిలాడ్‌లో అతనొక నాటకం చూశాడు. ఆ నాటకం పేరు 'THE LAST OF THE KIGKLEMEN' ఆస్ట్రేలియాలోని వో మారుమూల ప్రాంతంలో గనుల వద్ద పనిచేస్తూ బతికె వ్యక్తుల గురించి రాసిన నాటకం యిది. నాగరికతకి, జనానికి దూరంగా బతికే యీ వ్యక్తులలోని విచిత్ర మానసికస్థితి, సంఘర్షణ యీ నాటకానికి ప్రధాన వస్తువు. నాటకం చూసి చూడగానే నాటక రచయిత POWERS ని కలవటంకోసం తపించాడు రాడిక్. పవర్స్‌ని కలుసుకొని యీ నాటకాన్ని అమెరికాలో ప్రదర్శించటానికి హక్కులు తీసుకున్నాడు. కానీ పూర్తి యాసతో వున్న సంభాషణలు, గని వాతావరణాన్ని ప్రతిభింబించేలా సెట్ వెయ్యటం, పూర్తిగా దూళికొట్టుకుపోయినట్టుండే పాత్రలు నాటక ప్రదర్శన అంత తేలిగ్గా అమెరికాలో సాధ్యపడలేదు. ఎంతో ఖర్చు... మరింత రిస్క్ రాడిక్ ప్రయత్నాన్ని ముందుకి తీసుకెళ్ళలేదు. అయినా రాడిక్ ప్రయత్నాలు మానలేదు. కొన్నేళ్ళ తరువాత రచయిత పవర్స్ ఏజెంట్ రాడిక్‌కి మాస్టర్‌సన్‌ని పరిచయం చేశాడు.

మాస్టర్‌సన్‌కి రాడిక్ కన్నా నాటకాలపిచ్చి. అతను అమెరికాలో ఎన్నో నాటకాలని ప్రొడ్యూస్ చేశాడు. ఎన్నోసార్లు లక్షలు పోగొట్టుకున్నాడు, గడించాడు. బ్రాడ్‌వే లో నాటకం హిట్ అయితే అది చరిత్ర. అలాంటి బ్రాడ్‌వే హిట్‌లోనే చరిత్రలాంటిది మాస్టర్‌సన్ ప్రొడ్యూస్‌చేసిన 'ది బెస్ట్ లిటిల్ వేర్‌హౌస్ ఇన్ టెక్సాస్' (ఇది చలచిత్రంగా రూపొందింది. మన రాష్ట్రంలోని పలునగరాలలో ఆడింది) మాస్టర్‌సన్ రాడిక్‌కి అండగా నిలిచాడు. యీ నాటకం ప్రొడక్షన్‌లో ఎంతడబ్బైనా పెట్టుబడికిసిద్ధం అన్నాడు. సహజత్వంకోసం ఆస్ట్రేలియా గని ప్రాంతాల నుంచి 'రెడ్ డస్ట్'ని దిగుమతిచేసి సెట్ చేశారు.

చాలామంది మాస్టర్‌సన్‌ని నిరుత్సాహపరిచారు. ఇది పెద్ద రిస్క్, వద్దని. అయినా అతను వినలేదు.

'నాలోని జూదమనస్తత్వం నాటకాల విషయంలో వూరికే కూచోనివ్వదు. ఎంత రెస్ట్ అయితే నాకంత సరదా. నాకు నాటకం నచ్చింది. నాకు యితర జూదాలలో మోజులేదు. నేనిలా నాటకాల విషయంలో జీవితాంతం జూదం ఆడుతూనే వుంటా.

రాడిక్, మాస్టర్‌సన్ ప్రొడ్యూచేసిన ఆ నాటకం చరిత్రలో ఒక మరువలేని సంఘటన.

మంచి అభిరుచిలో, రకరకాల కళాప్రాంగణాలలో మనకి యిలాంటి జూదరులుంటే ఎంతో బాపుంటుంది.

— రావు